క్లుప్తంగా

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ముదిగొండ: మండలంలోని పండ్రేగుపల్లి, ఖానాపురం, సువర్ణాపురంలోని పోలింగ్ బూత్‌లను సెక్టోరియల్ ఆఫీసర్ సూర్యనారాయణ సోమవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో కిటికీలు, తలుపులు, విద్యుత్ సౌకర్యంతో పాటు మంచినీటి సౌకర్యం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. లేని చోట్ల మరమ్మతులు చేయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోనస్ ఇవ్వాలి



జేవీఆర్ ఓసీలో మేనేజర్ నర్సింహారావుకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

సత్తుపల్లిరూరల్: ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా సింగరేణి కార్మికులకు రావాల్సిన 32శాతం లాభాల వాటను ఇవ్వాలని సోమవారం జేవీఆర్ ఓసీ మేనేజర్ నర్సింహారావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, కోశాధికారి దమ్మాలపాటి నర్సింహారావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బరిగల శేఖర్, బ్రాంచ్ కౌన్సిలర్ నంబర్ జహంగీర్, అశోక్, కృష్ణ, ప్రసాదరావు, దామోదర్‌రావు పాల్గొన్నారు.

కూలీబంధు రూ.50 వేలు ఇవ్వాలి



మాట్లాడుతున్న బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ

సత్తుపల్లిరూరల్: వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.50వేలు కూలీబంధు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో సోమవారం బీకేఎంయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కూలీల సమస్యలపై పాలకులకు చిత్తశుద్ధిలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి ఉచిత ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చెన్నారావు, శ్రీను, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రమణమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, అంజమ్మ, రాములమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

దేశ భక్తి పెంపొందించుకోవాలి



ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

పెనుబల్లి: విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలని పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌చంద్ర సూచించారు. సోమవారం మేరా దేశ్ – మేరా మట్టి కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం వల్ల సమాజంపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో రత్నాకర్, కాశారావు, దుర్గ, భాస్కర్‌రావు, శేషగిరి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సాయిప్రవీణ్‌కు సత్కారం

కారేపల్లి: ఎస్ఆర్ఎఫ్ (శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్) 20వ వార్షికోత్సవం, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. కారేపల్లికి చెందిన లిటిల్‌స్టార్ ప్రిన్సిపాల్ యర్రా సాయిప్రవీణ్‌కు సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డును అందజేసి ఆదివారం ఖమ్మంలో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ అమరేష్, తెలంగాణ ఇన్‌కంటాక్స్ కమిషనర్ జీవన్‌లాల్, నిట్ వరంగల్ ప్రొఫెసర్ ఎన్వీ ఉమామహేష్, ఎర్రబెల్లి తిరుమలరావు, కొమ్మిని కిషోర్, రమణారావు, రాంచందర్‌రావు, బండి లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

ప్రసాద్ శర్మకు నివాళి

తల్లాడ: తల్లాడ శివాలయం అర్చకుడు నుదురుపాటి ప్రసాద్‌శర్మకు సోమవారం పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ప్రసాద్‌శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో ప్రసాద్‌శర్మ మృతి చెందగా ఆయన దశదిన కర్మ సందర్భంగా జరిగిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ.. గత 50 ఏళ్లుగా శివాలయం అర్చకులుగా ప్రసాద్ శర్మ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులుగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, ఎంపీటీసీ రఘుపతిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు వెంకట్‌లాల్, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, హరీష్‌రాజు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఎండుతున్న ఆశలు

- విడుదలకాని సాగర్ జలాలు
- ఆయకట్టు చివరి భూములకు అందని సాగునీరు
- నెర్రెలు బారుతున్న పొలాలు
- ఆందోళనలో రైతన్నలు



నీటి మట్టం తగ్గిన వైరా రిజర్వాయర్



నెర్రెలు బారిన ఆయకట్టు చివరి భూములు

వైరారూరల్: ఖరీఫ్ సీజన్‌లో కోటి ఆశలతో వరి సాగు చేస్తున్న రైతులకు వర్షాభావ పరిస్థితుల వలన ఆదిలోనే అష్టకష్టాలు మొదలయ్యాయి. జూలై చివరి వారంలో కురిసిన వర్షాలు మినహా ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వరుణుడు కరుణించకపోవడంతో వైరా రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయిలో తగ్గిపోయి ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందకపోవడంతో వరి పొలాలు నెర్రెలు బారీ ఎండిపోతున్నాయి. ఇంకో 50–60 రోజుల వరకు వరి పైర్లకు నిర్వీర్యంగా సాగునీరు అవసరం ఉన్న నేపథ్యాన రైతులు సాగర్ జలాల కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

మండలంలో 22 వేల ఎకరాల్లో సాగు..

వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సుమారు 22 వేల ఎకరాల సాగు భూమి ఉంది. ఈ ఏడాది జూలై చివర్లో భారీ వర్షాలు కురవడంతో రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 18.3 అడుగులు నిండి వరద ప్రవహించింది. దాంతో సంబంధిత శాఖ అధికారులు పంట పొలాలకు వారబందీ ప్రకారం రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వ కింద పంట పొలాలకు సాగు నీటిని విడుదల చేసిన నేపథ్యాన రైతులు ఆయకట్టు పరిధిలో సింహభాగం సుమారు 18 వేల ఎకరాలకు పైగా వరి సాగుచేయగా మరో నాలుగు వేల ఎకరాలల్లో పత్తి, మొక్కజొన్న, ఆయిల్‌ఫామ్ తదితర పంటలను సాగు చేస్తున్నారు. వరి సాగు మొదలు పెట్టిన నాటి నుంచి నేటి వరకు కూడా కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఇదే సమయంలో జూలై చివరి వారం, ఆగస్టు మొదటి కురిసిన వర్షాలు మినహా ఇంత వరకు సరైన వర్షాలు లేనందున రిజర్వాయర్ నీటి మట్టం ప్రస్తుతం 13.3 అడుగులకు చేరింది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం 14 అడుగుల నీటి రిజర్వాయర్‌లో విధిగా నిల్వ ఉంచి 11 మండలాలకు తాగునీరు అందించాల్సి ఉంది.

రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలి..

రైతులు సాగు చేసిన పంటల కోసం ప్రభుత్వం తక్షణమే సాగర్ జలాలతో రిజర్వాయర్‌ను నింపాల్సి ఉంది. ఈ ఏడాది సాగర్‌లో నీటి లభ్యత లేని కారణంగా ఇంత వరకు వైరాకు సాగర్ నీటిని విడుదల చేయలేదు. దీంతో ఎన్నెస్పీ ఆయకట్టు రైతులు వైరా రిజర్వాయర్ నీటిని అనధికారికంగా మూడు నుంచి నాలుగు వేల ఎకరాలకు వాడుకుంటున్నారు. భారీ వ్యవసాయ మోటార్లుతో కిలో మీటర్ల కొద్ది దూరం పైపులైన్లు వేసుకోని సాగునీటిని తమ పొలాలకు మళ్లించుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయకట్టు చివరి భాగంగా ఉన్న పాలడుగు, బోనకల్ మండలంలోని రాపెల్లి, చిన్నబీరవల్లి గ్రామాల రైతులకు సాగు నీరు అందడం లేదు. అదే విధంగా ఎడమ కాలువపై భాగంగా కూడా కొందరు ఇలానే చేయడంతో.. లింగన్నపాలెం, గరికపాడు, విప్పమడక గ్రామాల రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి సాగర్ జలాలతో రిజర్వాయర్‌ను నింపి రైతులకు సాగునీటిని అందించి పంటలను రక్షించాలి.

సాగునీరు అందించాలి..



వరిపైర్లు పొట్ట దశకు చేరుకున్నాయి. మరో రెండు నెలల పాటు సాగునీరు అవసరం. మా పొలాలు రిజర్వాయర్‌కు చివరి భూములు కావడంతో సాగునీరు అందడం లేదు. పై భాగంలోని రైతులంతా మోటార్లతో తమ పొలాలకు మళ్లించుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత శాఖాధికారులు వ్యవసాయ మోటార్లను నియంత్రించి చివరివరకు నీరు వచ్చేలా చూడాలి.

– బాణాల నరసింహచారీ, లింగన్నపాలెం

సాగర్ జలాలు విడుదల చేయాలి..



వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో రైతులు సింహభాగం వరకు వరిసాగు చేశారు. రిజర్వాయర్ నీటి మట్టం 13 అడుగులకు చేరడంతో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే కుడి, ఎడమ కాలువల కింద సాగు చేసిన చివరి ఆయకట్టు రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. కావున తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి సాగర్‌జలాలతో వైరా రిజర్వాయర్‌ను నింపాలి.

– బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

విజయం మనదే...

- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ నామా
- మధిరలో బూత్ కమిటీల సమావేశం, ప్రచారం ప్రారంభం



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్, పక్కన ఎంపీ నామా నాగేశ్వరరావు, కమల్‌రాజ్ తదితరులు

మధిర: మధిరలోని బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే విజయం ఖాయమైనట్లే కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. మధిరలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన పార్టీ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న వారు బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ ప్రచారాన్ని ప్రారంభించారు. తొలుత మంత్రి, ఎంపీకి మధిర మార్కెట్ వద్ద స్వాగతం పలికి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మధిరలో ఏళ్లుగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. ఏదిఏమైనా ఈసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. కేసీఆర్ నామినేషన్ అనంతరం మధిరలో జరిగే హాజరవుతారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరి కోసం కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా అమలుచేయగా, చింతకాని మండలంలో దళితులందరికీ దళితబంధు వర్తింపచేశారని చెప్పారు. ఈమేరకు ప్రభుత్వం అమలుచేసిన పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి కమల్‌రాజ్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి కమల్‌రాజ్ గెలుపులో కీలకభూమిక పోషిస్తానని తెలిపారు. పార్టీ శ్రేణులు ఎవరైనా తప్పు చేస్తే వారిని క్షమించేది లేదని చెప్పిన ఆయన... కొందరు గత ఎన్నికల్లో వెంటే ఉంటూ వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీ విజిల్ యాప్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ రవికుమార్

కల్లూరు: ఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ దీపికలకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు సోమవారం ఎంపీడీఓ రవికుమార్ ఎన్నికల కోడ్‌కు సంబంధించి సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లందరూ స్వచ్ఛందంగా ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ఎన్నికల్లో ధన ప్రలోభాలను వస్తు రూపంలో నగదు రూపంలో, గిఫ్ట్‌ల రూపంలో అరికట్టడానికి సీ విజిల్ యాప్ ఉపయోగాల గురించి వివరించారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకుని సీ విజిల్ యాప్ అందరి మొబైల్‌ల్లో డౌన్‌లోడ్ చేయించడం జరిగింది. సమావేశంలో ఏపీఎం వెంకట్రామారావు, సీసీలు వెంకటేశ్వర్లు, శ్యామలాదేవి, వెంకట్రావమ్మ, ఫాతిమా, ఎస్తేరు, రాధారుక్మిణి, అపర్ణలక్ష్మి పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ధ్యేయంగా సేవలు



తల్లాడలో బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్న డైరెక్టర్లు సుమంత్‌రెడ్డి, శ్రీశైలం

తల్లాడ: తల్లాడలోని కొత్తగూడెం రోడ్డులో సోమవారం ఫ్యూచర్ క్రాఫ్ కేర్ నూతన బ్రాంచ్‌ని డైరెక్టర్లు బుడిగ శ్రీశైలం, సుమంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లాడలో 24వ బ్రాంచ్‌ని ప్రారంభించి రైతుల అభివృద్ధే ధ్యేయంగా సేవలందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 బ్రాంచ్‌ల ద్వారా అన్ని రకాల అనుమతులు కల్గిన పెస్టిసైడ్స్‌ను రైతులకు విక్రయించి మన్ననలను పొందుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ శివకుమార్, బ్రాంచ్ మేనేజర్ సైదేశ్వరరావు, టీఎం శ్రీనివాస రెడ్డి, ఎండీఓ బాబు, నాగేశ్వర్, కిషోర్, ఉషశ్రీ, మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

మధిర/సత్తుపల్లిటౌన్/పెనుబల్లి/తల్లాడ: దసరా ఉత్సవాల్లో భాగంగా అన్ని మండలాల్లోని మహిళలు బతుకమ్మలను ఆటపాటలతో సందడిగా మారాయి. సోమవారం మధిరలోని సుందరయ్యనగర్‌లో, సత్తుపల్లిలోని బైపాస్‌రోడ్డులో, పెనుబల్లిలోని తూర్పు బజారులో, తల్లాడలోని కుర్నవల్లిలో మహిళలు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలు తయారు చేసి కోలాట నృత్యాలతో ఆడిపాడారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



మధిర: సుందరయ్య నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సత్తుపల్లిటౌన్: బైపాస్‌రోడ్‌లో బతుకమ్మలతో మహిళలు

ఆలయానికి ఇన్వర్టర్ వితరణ

వైరారూరల్: మండలంలోని కొండకొడిమ గ్రామంలో గల రామాలయంలో నిర్వహించే పూజ కార్యక్రమాలకు కరెంట్ పోతే ఇబ్బందులు కలగకుండా పులబాల సుబ్బారావు రూ.20 వేలు విలువ చేసే ఇన్వర్టర్‌ను సోమవారం ఆలయానికి వితరణగా అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొప్పుల వెంకటకృష్ణ, కార్యదర్శి బోనాల వీరభద్రరావు, కమిటీ సభ్యులు రంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలి



మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త రవి

వైరా: పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధాన్ని అంతమొందించి శాంతి కోసం ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని సామాజిక కార్యకర్త పిట్టల రవి, సీపీఎం జిల్లా నాయకుడు బొంతు రాంబాబు అన్నారు. వైరాలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్టడీ సర్కిల్‌లో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలస్తీనా స్వతంత్ర దేశంగా బతికే హక్కును ఇజ్రాయిల్ కాల రాస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బొంతు సమత, మందడపు రామారావు, పారుపల్లి కృష్ణారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చలపతిరావు, ప్రసాద్, జమాల్, మురళి, సాంబ శివరావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పెనుబల్లి: మండలంలోని కొత్తకారాయిగూడెంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు సోమవారం పలు కుటుంబాలను పరామర్శించారు. కొత్తకారాయిగూడెంలో మేడా మోహన్ కృష్ణయ్య, ఎం.రామకృష్ణలు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, వినీల్, సర్పంచ్‌లు దొడ్డపనేని శ్రీదేవి, చెన్నారావు, ఆళ్ల అప్పారావు, తావు నాయక్, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు కట్టా రాముకు పరామర్శ

తల్లాడ: మండలంలోని ముద్దునూరు పంచాయతీ రంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కట్టా రాము తండ్రి కట్టా గౌరీశంకర్ (88) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గౌరీశంకర్ మృత దేహం వద్ద ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, రైతు సమన్వయ సమితి తల్లాడ మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, దిరిశాల దాసురావు, దిరిశాల నరసింహారావు, తాతా బాస్కర్‌రావు, సర్పంచ్ రేణుక, ఎంపీటీసీ పద్మ తదితరులు నివాళులర్పించారు.

ఘనంగా శరన్నవరాత్రోత్సవాలు

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో దుర్గాదేవి అమ్మవారు శ్రీగాయత్రీదేవిగా భక్తులకు దర్శనమివ్వగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. శ్రీ గాయత్రీ దేవి అవతారం యొక్క విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



పెనుబల్లి: వీఎంబంజర్ బాలస్వామి ఆశ్రమంలో.. కనకదుర్గమ్మకు కుంకుమ పూజ చేస్తున్న భక్తులు



తల్లాడ: మంగళగౌరీ అవతారంలో..



వైరారూరల్: గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు



సత్తుపల్లిటౌన్: శ్రీజ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో..



మధిర: శ్రీ వాసవీ ఆలయంలో..



బోనకల్‌లో..



చింతకాని: మత్కేపల్లిలో..



ముదిగొండ: అమ్మపేటలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న మాలధారులు

కాంగ్రెస్ విస్తృత ప్రచారం



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లిటౌన్: రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రగమయి అన్నారు. సోమవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా.. పట్టణంలోని మహాత్మాగాంధీరోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ.. పథకాలను వివరించాడు. తాపీ వర్కర్‌తో కలిసి కొద్దిసేపు పనిచేసి కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మానుకోట ప్రసాద్, ఎండీ కమల్‌పాషా, ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, మొరిశెట్టి సాంబశివరావు, వీరివాడ నాభూషణం, ఎ.సందీప్, ఆనంద్, నాగేశ్వరరావు, రాకేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా భట్టిని గెలిపించాలి..

ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను గెలిపించాలని కోరుతూ సోమవారం రాత్రి మండలంలోని రామన్నపాలెం, తక్కెళ్లపాడు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే నెరవేరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు నరసింహారావు, వెంకటకృష్ణారావు, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, యశోద, శ్రీనివాసరావు, సందీప్, రామిరెడ్డి, కోటరెడ్డి, వెంకటేశ్వర్లు, బాలాజీ రెడ్డి, వేణు, నర్సిరెడ్డి, రమేష్ , ప్రశాంత్, కోటి, ప్రసాద్, ఓబయ్య, ప్రేమ్‌కుమార్, కరుణాకర్, ఏసురత్నం, రవి, పుష్పరాజు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



కొత్తపల్లి నరసింహారావుకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న సూర్య విక్రమాదిత్య

మధిర: మధిర పట్టణంలోని లడకబజార్ 17వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొత్తపల్లి నరసింహారావు సోమవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, తనయుడు సూర్య విక్రమాదిత్య ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో మధిరతో పాటు రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో సంగెపు వెంకటేశ్వర్లు, కంభంపాటి అరుణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్ ధనికుమార్, నాయకులు అప్పారావు, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, టీవీ రెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన



గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్, కౌన్సిలర్లు

సత్తుపల్లి: బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. శనివారం పట్టణంలోని 14వ వార్డు గాంధీనగర్‌లో ఇంటింటికీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చల్లగుండ్ల కృష్ణయ్య, ఎండీ గఫార్‌ఖాన్, సలీమాఖాతూన్, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, కౌన్సిలర్ గుండ్ర రాఘవేందర్, మేకల నర్సింహారావు, వెనిగళ్ల గోపి, మరికంటి శ్రీను, చింతల సత్యనారాయణ, తడికమళ్ల ప్రకాశరావు, పర్వతనేని వేణు, అంకమరాజు, అబ్దుల్లా, వేములపల్లి మధు, ఆనంద్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేష్

మధిరరూరల్: మండలంలోని ఆత్కూరు ఆరోగ్య ఉప కేంద్రంలో మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి బి.వెంకటేష్ ఆధ్వర్యంలో.. గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి ఆత్కూరు, కష్ణాపురం, వంగవీడు, వెంకటాపురం, సిరిపురం, మల్లవరం గ్రామాల నుంచి గర్భిణులు వచ్చి హిమోగ్లోబిన్, బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యుడు వెంకటేష్ మాట్లాడుతూ.. గర్భిణులు ప్రతినెల తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని, రక్తలేమి లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది భాస్కర్‌రావు, మరియరాణి, సుభాషిణి, కిరణ్, సత్యవాణి, సరస్వతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సఖినవీడులో..



సఖినవీడులో స్థానికులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్లు వెంకట్‌లాల్, సమీర

ఎర్రుపాలెం: మండలంలోని సఖినవీడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్యాస్ట్రబుల్, జ్వరం, జలుబు, దగ్గు, షుగర్, బీపీ, తదితర వ్యాధులతో బాధపడుతున్న 87 మంది రోగులకు డాక్టర్ వెంకట్‌లాల్, డాక్టర్ సమీర వైద్య పరీక్షలు చేసి.. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామకృష్ణ, సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ రామకోటేశ్వరరావు, సూపర్‌వైజర్ లతాశ్రీ, ఏఎస్ఎం భవాని, హెచ్ఈఓ సదాశివరావు, ఫార్మాసిస్టు శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.